# 4. ప్రణాళిక రచన - వనరుల వినియోగం - సహ పాఠ్య కార్యక్రమం

1. పాఠ్య ప్రణాళిక దేని ఆధారంగా రూపొందిస్తారు?
   ఎ) ప్రభుత్వ ఆదేశానుసారం బి) విద్యా ప్రణాళిక ఆధారంగా
   సి) ప్రణాళికేతర కార్యక్రమాల ద్వారా డి) ఉపాధ్యాయుడి ఇష్టానుసారంగా
2. పాఠ్య ప్రణాళికలో అంశాలన్నీ పాఠ్య పుస్తకాల్లో...........?
   ఎ) ఉంటాయి బి) ఉండవు సి) ఉండకూడదు డి) ఉండవచ్చు
3. పాఠ్య ప్రణాళికలు లేని అంశాలను ఉపాధ్యాయుడు ఏ విధంగా పూర్తిచేయాలి?
   ఎ) బోధనాభ్యసన కృత్యాలు ద్వారా బి) ప్రణాళిక ద్వారా
   సి) ప్రణాళికేతర కార్యక్రమాల ద్వారా డి) పైవన్నీ
4. విద్యార్థిని అమితంగా ప్రభావితం చేసే ప్రసార మాధ్యమాలు?
   ఎ) టీ.వీ.లు బి) పత్రికలు సి) సినిమాలు డి) పైవన్నీ
5. విద్యా ప్రణాళిక రూపకల్పన దేని ఆధారంగా జరుగుతుంది?
   ఎ) జాతీయ అవసరాలు బి) సామాజిక, సాంస్కృతిక అవసరాలు
   సి) ఆర్థిక అవసరాలు డి) పైవన్నీ
6. నేటి విద్యా లక్ష్యాల రూపకల్పనలో ప్రధానమైనవి?
   ఎ) జాతీయ సమైక్యత బి) దేశ సమైక్యత
   సి) నైతిక విలువల పరిరక్షణ డి) పైవన్నీ
7. జాతీయ విద్యా ప్రణాళికను ప్రభుత్వం ఎప్పుడు ప్రవేశపెట్టింది?
   ఎ) 1966 బి) 1986 సి) 1976 డి) 1996
8. జాతీయ ప్రణాళికలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో మౌలికాంశాలు ఏవి?
   ఎ) మానవ వనరుల వికాస సాధన
   బి) రాజ్యాంగ నిర్దేశానుసారంగా వైయక్తిక, సామాజిక విలువల సాధన
   సి) విద్యార్థి కేంద్రీకృత విధానం డి) పైవన్నీ
9. దేశవ్యాప్తంగా ప్రాథమిక దశ విద్యార్థుల కోసం కనీస అభ్యసన స్థాయిని ప్రభుత్వం ఎప్పుడు ప్రవేశపెట్టింది?
   ఎ) 1986 బి) 1991 సి) 1976 డి) 1974
10. ప్రవేశ సోపానం లక్ష్యం ఏంటి?
   ఎ) ఇంటి పని పరిశీలన బి) చెప్పబోవు పాఠ్యాంశ పరిచయం
   సి) పూర్వ జ్ఞాన పరిశీలన డి) మూల్యాంకనం
11. పాఠ్యాంశ ఎన్నికలో ఉండాల్సిన ప్రధానాంశాలు?

ఎ) భాషా సామగ్రి బి) సాహిత్య సామగ్రి
సి) జాతీయాలు, నుడి కారాలు డి) పైవన్నీ

12. విద్యార్థులు తెలుగు భాషా పరిణామం తెలుసుకోవాలంటే పాఠ్యాంశాలు ఏ విధంగా ఉండాలి?
ఎ) ప్రాచీన కవిత్వం బి) ఆధునిక కవిత్వం
సి) నన్నయ నుంచి నేటి వచన కవిత్వం వరకు డి) ఇతర సాహిత్య ప్రక్రియలు

13. సాక్షి వ్యాస సంపుటి రచయిత?
ఎ) చిలకమర్తి బి) పానుగంటి లక్ష్మీ నరసింహారావు
సి) వీరేశలింగం డి) గురజాడ

14. 'సాక్షి' వ్యాసాలకు మూలం?
ఎ) బ్రౌన్ వ్యాసాలు బి) బేకన్ వ్యాసాలు
సి) ఎడిసన్ స్పెక్టేటర్ డి) అరిస్టాటిల్ వ్యాసాలు

15. విద్యార్థుల భాషా నైపుణ్యానికి దోహదం చేసే వ్యాసాలు?
ఎ) వీరేశలింగం వ్యాసాలు బి) సాక్షి వ్యాసాలు
సి) పాత సూఇని వ్యాసాలు డి) జియ్యర్ సూరి వ్యాసాలు

16. ప్రస్తుతం పదో తరగతి తెలుగు పాఠ్య ప్రణాళికలో కవిత్వం ఎన్ని పంక్తుల వరకు ఉండవచ్చు?
ఎ) 150 బి) 200 సి) 250 డి) 300

17. ఉపవాచక పరిధి ఎన్ని పుటలకు మించకుండా ఉండాలి?
ఎ) 100 బి) 120 సి) 150 డి) 200

18. ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉండే గ్రంథం?
ఎ) నిఘంటువు బి) విజ్ఞాన సర్వస్వం సి) అధ్యాపక దర్శిని డి) వర్క్‌బుక్

19. పాఠ్య ప్రణాళిక నిర్మాణ సూత్రాలు (లేదా) సోపానాలు ఎన్ని?
ఎ) ఐదు బి) ఏడు సి) ఎనిమిది డి) పది

20. విద్య గుణాత్మక విలువ తెలుసుకోవాలంటే ఉపకరించే సాధనం?
ఎ) అభ్యసన పద్ధతి బి) అంశాల నిర్ణయం
సి) మూల్యాంకనం డి) లక్ష్యాల రూపకల్పన

## సమాధానాలు

1) బి 2) బి 3) డి 4) డి 5) డి 6) డి 7) బి 8) డి 9) బి 10) సి 11) డి 12) సి 13) బి 14) సి
15) బి 16) సి 17) ఎ 18) సి 19) బి 20) సి

SAKSHI

SAKSHI